# నేటి నుంచి కేయూ గణిత విభాగంలో సదస్సు

**కేయూ క్యాంపస్, న్యూస్‌టుడే:** ఆంధ్రప్రదేశ్ గణిత సంఘం 26వ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి కాకతీయ విశ్వవిద్యాలయంలో గణిత సదస్సును నిర్వహించనున్నట్లు కేయూ గణిత విభాగం శాఖాధిపతి, సదస్సు సంచాలకులు ఆచార్య టి.శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు. "రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ మ్యాథ మెటిక్స్" అనే అంశంపైన మూడు రోజుల సదస్సు ఉంటుందని వివరించారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ఆచార్య టి.పాపిరెడ్డి శుక్ర వారం ఉదయం 9.30 గంటలకు కేయూ సెనెట్‌హాల్లో సదస్సును ప్రారంభించి ముఖ్య అతిథిగా ప్రసంగిస్తారని పేర్కొన్నారు. కేయూ ఉపకులపతి ఆచార్య ఆర్.సాయన్న అధ్యక్షతన జరిగే సమావేశంలో ద్రవిడియన్ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య పీవీ.అరుణాచలం కీలకోపన్యాసం చేస్తారని తెలి పారు. కేయూ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య టి.రవీందర్‌రెడ్డి, సైన్స్ డీన్ ఆచార్య వై.ప్రమీలాదేవి, గణిత విభాగం పాఠ్య ప్రణాళిక సంఘం అధ్యక్షురాలు డాక్టర్ ఎం.తిరుమలాదేవిలు ప్రత్యేక అతిథులు పాల్గొని ప్రసంగిస్తారని పేర్కొ న్నారు. రెండు రాష్ట్రాల నుంచి 300 మంది గణిత నిపుణులు పాల్గొని 150 వరకు పరిశోధనాపత్రాలను సమర్పిస్తారని శ్రీనివాస్ తెలిపారు. 12వ తేదీన గణిత సొసైటీ సర్వసభ్య సమావేశం ఉంటుందని స్పష్టం చేశారు.




సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న కేయూ వీసీ సాయన్న, శ్రీనివాస్ తదితరులు

# మ్యాథ్స్‌తోనే లాజికల్, అనలటికల్ థింకింగ్

## ఏపీ మ్యాథమెటికల్ 26వ కాంగ్రెస్ సదస్సులో కేయూ వీసీ సాయన్న

**కేయూ క్యాంపస్(కాళోజీ జంక్షన్):** లాజికల్ థింకింగ్, అనలటికల్ థింకింగ్ మ్యాథ్స్‌తోనే అలవడుతాయని, గణిత పరిశోధనలతోనే మోడల్స్ ఆధారంగా పలు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఆర్.సాయన్న అన్నారు. కేయూ గణిత విభాగం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఏపీ మ్యాథమెటికల్ సొసైటీ 26వ కాంగ్రెస్ రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ అడ్వాన్సెస్ మ్యాథమెటిక్స్ అనే అంశంపై శుక్రవారం సదస్సు జరిగింది. కేయూ సెనెట్ హాల్‌లో ఏపీ మ్యాథమెటికల్ సొసైటీ అధ్యక్షుడు, కేయూ మ్యాథ్స్ విభాగం అధ్యక్షుడు ప్రొఫెసర్‌టి.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సదస్సును వీసీ ప్రొఫెసర్ సాయన్న హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సదస్సు ప్రారంభంలో వరంగల్ ఎన్ఐటీ మ్యాథ్స్ ప్రొఫెసర్ టీపీకే అయ్యంగార్ మృతికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వీసీ సాయన్న మాట్లాడుతూ ఏపీ మ్యాథ్‌మెటికల్ కాంగ్రెస్ సదస్సును కేయూలో రెండవసారి నిర్వహించడం అభినందనీయమన్నారు. ద్రవిడియన్ యూనివర్సిటీ మాజీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ వీవీ అరుణాచలం మాట్లాడుతూ క్రీస్తు పూర్వం 550 సంవత్సరంలో పైథగారస్‌తో మొదలు అనేక మంది శాస్త్రజ్ఞులు అద్భుత గణిత సిద్ధాంతాలుఆవిష్కరించారన్నారు. ఇటీవల ప్రైమ్‌నెంబర్ల విషయంలో ఐఐటీ ఖరగ్‌పూర్ అగర్వాల్, కాజల్, సక్సెనాలు ఆవిష్కరించిన గణిత సిద్ధాతం ప్రపంచ వ్యాప్తంగా మన్ననలు అందుకుందని అన్నారు. సదస్సులో సావనీర్‌ను ఆవిష్కరించి పలువురు గణిత మేధావులను సన్మానించారు. ఈసదస్సులో ఏపీ మ్యాథ్స్ సొసైటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ టి.నాగయ్య, డీన్ ప్రొఫెసర్ వై.ప్రమీల దేవి, డాక్టర్ ఎల్‌పీ రాజ్‌కుమార్, ప్రొఫెసర్ ఎం.మల్లారెడ్డి, డాక్టర్ టి.సుమతి ఉమామహేశ్వరి, డాక్టర్ ఆర్.బాలవీశర్మ పాల్గొన్నారు.

# కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి సాయన్న




ప్రసంగిస్తున్న ఆచార్య సాయన్న

**కేయూ క్యాంపస్, న్యూస్ టుడే:** ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాల్లో జరుగుతున్న పరిశోధనలను గణితశాస్త్రం ప్రభావితం చేస్తోందని కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఆర్.సాయన్న అన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో గణిత పరిజ్ఞానం ముఖ్య భూమికను పోషిస్తుందని పేర్కొన్నారు. ఏపీ గణిత అధ్యాపకుల సంఘం 26వ కాంగ్రెస్ శుక్రవారం కేయూలో ప్రారంభమైంది. సెనెట్‌హాల్లో కేయూ ఉపకులపతి ఆచార్య ఆర్.సాయన్న జ్యోతి వెలిగించి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా 'గణితశాస్త్రంలో ఇటీవల జరుగుతున్న మార్పులు'' అనే అంశంపైన ఏర్పాటు చేసిన సమావేశంలో వీసీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేయూ గణిత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి కేయూ గణిత విభాగం శాఖాధిపతి ఆచార్య టి.శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి హాజరైన అధ్యాపకులు, పరిశోధకులను ఉద్దేశించి సాయన్న ప్రసంగిస్తూ.. తార్కిక, విశ్లేషణాత్మక విజ్ఞానం గణితంలోనే సాధ్యమవుతుందని వివరించారు. గణితంతో పరిశోధనారంగంలో పలు సమస్యలకు పరిష్కారాన్ని కనుగొనవచ్చని తెలిపారు. కేయూలోని గణితం విభాగం అభివృద్ధిలో పయనిస్తుందని కొనియాడారు. మేథమెటికల్ సొసైటీ రాష్ట్ర సదస్సును కేయూలో రెండోసారి నిర్వహించడం అభినందనీయమన్నారు.

ద్రవిడియన్ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి విశ్రాంత ఆచార్యులు పీవీ.అరుణాచలం కీలకోపన్యాసం చేశారు. క్రీస్తు పూర్వం 550వ సంవత్సరం నుంచి పైథాగరస్ మొదలుకొని ఎంతోమంది నిపుణులు అద్భుతాలు సృష్టించారని చెప్పారు. కొత్త గణిత సిద్ధాంతాలను ఆవిష్కరించారని వివరించారు. ప్రైమ్ నంబర్ల విషయంలో ఐఐటీ ఖరగ్‌పూర్ గణిత నిపుణులు అగర్వాల్, కాజోల్, సక్సేనాలు ఆవిష్కరించిన విజ్ఞానం మేధావుల మెప్పుపొందిందన్నారు.

**ఆచార్య టి.శ్రీనివాస్ ప్రసంగిస్తూ..** కేయూలో రెండోసారి సదస్సును ఏర్పాటు చేశామని అన్నారు. 2006లో కూడా కేయూలోనే రాష్ట్ర సదస్సును నిర్వహించినట్లు తెలిపారు. మూడు రోజుల కార్యక్రమాల్లో 150 పరిశోధనా పత్రాలను సమర్పిస్తారని పేర్కొన్నారు. సదస్సు ఉద్దేశాలను కేయూ గణిత విభాగం పాఠ్యప్రణాళిక సంఘం అధ్యక్షురాలు డాక్టర్ ఎం.తిరుమలాదేవి వివరించారు. కేయూ సైన్స్ డీన్ ఆచార్య వై.ప్రమీలాదేవి, గణితం ఆచార్యులు పి.మల్లారెడ్డి, కేయూ మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.సుమతి ఉమామహేశ్వరీ, సంఘం కార్యదర్శి డాక్టర్ టి.నాగయ్య, డాక్టర్ ఎల్‌పీ.రాజ్‌కుమార్, పలు విశ్వవిద్యాలయాల నుంచి అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారు. అతిథులను నిర్వాహకులు సన్మానించారు. సదస్సుకు సంబంధించిన అంశాలతో రూపొందించిన సావనీర్‌ను అతిథులు ఆవిష్కరించారు.



హాజరైన అధ్యాపకులు

# గణితశాస్త్రంలో మరిన్ని పరిశోధనలు జరగాలి

**కేయూ క్యాంపస్, న్యూస్‌టుడే:** ణితశాస్త్రంలో మరిన్ని పరిశోధనలు రగాల్సిన అవశ్యకత ఎంతో ఉందని కతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ చార్య కె.పురుషోత్తం అన్నారు. ందు కోసం యువ పరిశోధకులు రంతరం శ్రమించాలని ఉద్బోధిం రు. ఆంధ్రప్రదేశ్ మ్యాథమెటికల్ సైటీ మూడు రోజుల సమావేశాలు దివారం సాయంత్రం కేయూలో ముగిశాయి. సొసైటీ అధ్యక్షుడు, యూ గణిత విభాగం శాఖాధిపతి చార్య తోట శ్రీనివాస్ అధ్యక్షతన జరి న ముగింపు సమావేశంలో పురు త్తం ముఖ్య అతిథిగా హాజరై ప్రసం చారు. మానవుల నిత్యజీవితంలో గణితం బాగ ందన్నారు. ముఖ్యంగా పరిశోధకులు ఈ రంగం పూర్తి అవగాహన పెంచుకోవాలని అన్నారు. తంలో వస్తున్న మార్పులను క్షుణ్ణంగా పరిశీలించా ని ఉద్బోధించారు. కేయూ గణిత విభాగం వారు తీయ స్థాయిలో అధ్యాపకుల సదస్సును నిర్వహిం డం అభినందనీయమన్నారు. కేయూ విశ్వవిద్యాల



ప్రసంగిస్తున్న ఆచార్య పురుషోత్తం

యాల విశ్రాంత సంఘం సమన్వయకులు, ఫార్మసీ సీనియర్ ఆచార్యులు ఎం.సారంగపాణి ప్రసంగిస్తూ యూజీసీ నిధులను పరిశోధకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిపాదనలు పంపిస్తే నిధులు కేటాయించడానికి యూజీసీ సిద్ధంగా ఉందని చెప్పారు. సదస్సు నిర్వహకులు ఆచార్య టి.శ్రీనివాస్ ప్రసంగిస్తూ గణితశాస్త్రంలో వస్తున్న మార్పులపై చర్చించినట్లు తెలిపారు. మొత్తం 12 స్మారకోపన్యా సాలు, 10 ప్రత్యేక ఉపన్యాసాలతో పాటుగా, గణితంలోని పలు అంశాల పైన పలు విశ్వవిద్యాలయాల నుంచి హాజరైన అధ్యాపకులు, పరిశోధకులు 150 వరకు పరిశోధనా పత్రాలను సమ ర్పించారని పేర్కొన్నారు. గణిత నిపు ణులు ఎం.శంకర్‌రావును శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. గణిత అధ్యాపకుల సంఘం నేతలు డాక్టర్ ఎం.తిరుమలాదేవి, డాక్టర్ టి. నాగయ్య, పి.నారాయణస్వామి ప్రసం గించారు. ఈకార్యక్రమంలో కేయూ గణితం అధ్యాపకులు ఆచార్య పి.మల్లా రెడ్డి, డాక్టర్ ఎల్‌పి. రాజ్‌కు మార్, డాక్టర్ టి. సుమతి ఉమామహే శ్వరి, డాక్టర్ సోమయ్య, డాక్టర్ బాలవీశర్మ, డాక్టర్ సౌజన్య, రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారు.

క్యాంపస్